సోమలింగాపురంలో జోరుగా పారిశుద్ధ్య పనులు

విశాలాంధ్ర - మెరకముడిదాం : మెరక ముడిదాం మండలం సోమలింగాపురం గ్రామంలో మంగళవారం నాడు పారిశుధ్య పనులు జోరుగా సాగుతున్న యి.పారిశుధ్య కార్మికులు పారిశుధ్య పనులు బీసీ వీధుల్లోను ప్రధాన రోడ్డుకు ఇరు వైపులా వున్నా కలవల్లో వున్నా పూడిక తీత లుతో పాటు డొంకలును పూర్తిగా తొలగిస్తున్నారు. గత కొన్ని రోజులుగా డొంకలు పూడికలు అధికంగా పేరుకుపోవడంతో వ్యాధులు వ్యాపించే అవకాశం ఉన్నందు వలన ముందు జాగ్రత్త చర్య లుగా పంచా యతీ పాలక వర్గం ము మ్మరింగా గ్రామాలో పారిశుద్ధ్య పనులు నిర్వహిస్తున్నారు. గ్రామాలో పారిశుధ్యం మెరుగు పరిచేందుకు పంచాయతీ పాలకవర్గం శ్రీకారం చుట్టింది. అంతే కాకుండా బ్లీచింగ్ పెనాయిల్ పిచికారి చేస్తున్నారు. సోమ లింగాపురం జరుగుతున్న పనులను శిరువూరి కృష్ణ మూర్తి రాజు సర్పంచ్ పర్యవేక్షణలో జరుగుతున్నాయి.

ఎంపీడీవోకు బదిలీ.. సన్మానం

విశాలాంధ్ర - తెర్లాం : మండలంలో పని చేస్తున్న ఎంపీడీవో బి.మధుసూదన్ రావుకు శ్రీకాకుళం జిల్లా నరసన్నపేట మండలానికి బదిలీ అయినట్లు ఆయన తెలిపారు. ఆయన ఎన్నికల ముందు అక్కడ నుండే బదిలీపై వచ్చారని, ఈయనకు స్థానిక నాయకులు మాజీ ఎంపీపీ ఎన్ వెంకటేశ్వరరావు, మండల పార్టీ అధ్యక్షులు ఎన్ వెంకట్ నాయుడు, సర్పంచులు బోడెల రూప, ఎంపీ టీసీ జి.ఆనంద్, ఏ.దిలీప్ కుమార్, సత్యనారాయణ, ఎస్ రాంబాబు, బోడెల. విజయ్ బాబు, పంచాయతీ కార్యదర్శులు, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

ఎమ్మెల్యే బేబీనాయనను కలిసిన తహశీల్దార్

విశాలాంధ్ర - తెర్లాం : మండలంలో పనిచేస్తున్న తాసిల్దార్ జి హేమంత్ కుమార్ సోమవారం స్థానిక ఎమ్మెల్యే బేబీ నాయనని కలిశారు. ఈనెల 15వ తేదీ నుండి జరుగు రెవెన్యూ సదస్సులు గురించి ఆయనకు తెలిపారు. ప్రభుత్వము ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రెవెన్యూ సంస్థల గురించి తెలిపారు. ఈయనతో వీఆర్వో సంఘం నాయకులు ఎస్ నరసింహనాయుడు, వీఆర్వోలు పాల్గొన్నారు.

కెంబూరి కుటుంబాన్ని పరామర్శించిన పడాల

విశాలాంధ్ర - చీపురుపల్లి : ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, బొబ్బిలి మాజీ పార్లమెంటు సభ్యులు, కేంబూరి రామ్మోహన్ రావు కుటుంబాన్ని మాజీ మంత్రి పడాల అరుణ మంగళవారం నాడు పరామర్శించారు. కెంబూరి రామ్మోహన్ రావు వంటి సీనియర్ నాయకులు మృతి పార్టీకి తీరని లోటు అని ఈ సందర్భంగా ఆమె అన్నారు. కింబూరి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అది మంత్రి కిమిడి మృణాళిని జనసేన పార్టీ రాష్ట్ర ప్రచార కమిటీ కన్వీనర్ కోట్ల కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

గ్రంథాలయానికి పుస్తకాలు వితరణ

విశాలాంధ్ర - శృంగవరపుకోట : శృంగవరపుకోట పట్టణ కేంద్రంలో గల శాఖా గ్రంధాలయమునకు మేడిశెట్టి జయరాం మరియు కెనరా బ్యాంక్ మేనేజర్ తిరుపతి రావు వీరిద్దరూ కలిసి సంయుక్తంగా నాలుగు వేల రూపాయలు విలువచేసే వివిధ పోటీ పరీక్షలు ఉపయోగపడే పుస్తకాలను బహుమతిగా అందించారు, విద్యార్థిని విద్యార్థులు ఈ పుస్తకాలను వినియోగించుకుని రాబోయే కాలంలో వ్రాసే పోటీ పరీక్షలలో మెరుగైన విజయాలు సాధించాలని కోరారు వీరికి గ్రంధాలయం తరుపున పాఠకులు మరియు లైబ్రేరియన్ దామోదర శ్రీధర్ కృతజ్ఞతలు తెలిపితిరి.

నేడు సహారా బాధితుల భారీ ర్యాలీ

విశాలాంధ్ర - శృంగవరపుకోట : పేద ప్రజలు, చిరు వ్యాపారులు, రైతులు, కార్మికులు, మధ్యతరగతి ప్రజలు సహారాలో దాచుకున్న డబ్బును వెంటనే చెల్లించాలని డిమాండ్ చేస్తూ సిఐటియు ఆధ్వర్యంలో సహారా బాధితుల సంఘం పిలుపులో భాగంగా బుధవారం శృంగవరపు కోట పట్టణంలో భారీ ర్యాలీ నిర్వ హిస్తున్నట్లు సహార బాధితుల సంఘం జిల్లా కార్యదర్శి ఎం.సూరిబాబు పిలుపునిచ్చారు ఈ సందర్భంగా మంగళవారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లా డుతూ సహార ఖాతాదారుల సమస్యలను పరిష్క రించాలని కోరుతూ నిర్వహిస్తున్న నియోజకవర్గ స్థాయి సహారా బాధితుల కొరకు నిర్వహిస్తున్న ర్యాలీలో పెద్ద ఎత్తున ఖాతాదారులు పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

మాదకద్రవ్యాలపై నియంత్రణ చర్యలు తీసుకోవాలి

ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్నటువంటి పోస్టులను భర్తీ చేయాలి

విశాలాంధ్ర - విజయనగరం టౌన్ : రాష్ట్రంలో జరుగుతున్న మాదకద్రవ్యాల వ్యాపారంపై చర్యలు తీసుకోవాలని,వివిధ ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయాలని ఏఐవైఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి. ఎన్ లెనిన్ బాబు డిమాండ్ చేశారు. మంగళవారం విజయనగరంలో ఉన్న కామ్రేడ్ దాసరి నాగభూషణ్ అమర్ భవన్లో పార్వతీపురం మన్యం, విజయనగరం జిల్లా ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా ఏఐవైఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎన్ లెనిన్ బాబు మాట్లాడుతూ మత్తు పదార్థాలు సేవించడం ద్వారా విద్యార్థుల జీవితాలు చిన్నాభిన్నం అవుతున్నాయన్నారు. గంజాయి సేవించడం ద్వారా అనేక రకమైన ఆరోగ్య సమస్యలు, శరీరంలో ఉన్న అవయవాలన్నీ దెబ్బ తింటాయని, వీటిపైనా పూర్తిగా విద్యార్థులే బాధ్యత తీసుకుని గంజాయి, మత్తు పదార్థాల నుంచి ప్రజలను చైతన్యవంతం చేయడంలో విద్యార్థులు. యువత కీలకపాత్ర పోషించాలన్నారు. భారతదేశంలో యువత పెద్ద ఎత్తున ఉన్నప్పటికీ కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిస్థాయిలో హెరాయిన్, కోకాయిన్, గంజాయి లాంటి ప్రమాదకరమైన మత్తు పదార్థాలు అనేక ప్రాంతాల నుండి తరలిస్తున్నప్పటికీ వాటిని అరికట్టడంలో పూర్తిస్థాయిలో ప్రభుత్వాలు వైఫల్యం చెందాయన్నారు. నేటి బాలలే రేపటి పౌరులని విద్యార్థులందరూ గాంధీజీ, సుభాష్ చంద్రబోస్, భగత్ సింగ్, చేగువేరా స్ఫూర్తితో క్రమశిక్షణగా దేశ భవిష్యత్తును కాపాడలని, ఇలాంటి ప్రమాదకరమైన మత్తు పదార్థాలపై అవగాహన కలిగి వాటికి దూరంగా ఉండాలని కోరారు. తల్లిదండ్రులు మాటలు విని మంచి ప్రవర్తనతో మెలిగి మంచి జీవితాలను అధిరోహించాలని, ఎన్నికలు సమయంలో ఏదైతే రాష్ట్ర యువతకు ఇచ్చిన హామీలను తక్షణమే ప్రభుత్వం అమలు చేయాలని. నిరుద్యోగ యువతకు నిరుద్యోగ భృతి ఉద్యోగ అవకాశాలు కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎం యుగంధర్. ఏఐవైఎఫ్ మన్యం, విజయనగరం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు. బీటీ నాయుడు. గోపి నాయుడు. బూర వాసు కోట అప్పన్న. రెండు జిల్లాల నాయకులు పాల్గొన్నారు.

నగరపంచాయతీలో పోర్జరీ పట్టాలతో ఇళ్ల నిర్మాణాలు చేపట్టిన వారిపై చర్యలు తీసుకోవాలి

విశాలాంధ్ర - నెల్లిమర్ల : నెల్లిమర్ల నగరపంచాయతీలో పోర్జరీ పట్టాలతో ఇళ్ల నిర్మాణాలు చేపట్టిన వారిపై చర్యలు తీసుకోవాలని ఏడో వార్డు కౌన్సిలర్ మైపాడ ప్రసాద్ కోరారు. ఈమేరకు కమిషనర్ పి బాలాజీ ప్రసాద్ కి మంగళవారం వినతిపత్రం అందించారు. అలబాన వీధిలో సర్వే నెంబరు 312 ఓ వ్యక్తి ఇల్లు నిర్మాణం చేపట్టడంతో పాటు, రహదారిపై పాక నిర్మాణం చేపట్టారని ఫిర్యాదు ఇచ్చారు. అలాగే కీర్తివీధి సర్వేనెంబరు 90 మెట్టపై ఉన్న ప్రభుత్వ భూమిలో కొంతమంది పోర్జరీ పట్టాలతో ఇళ్ల నిర్మాణాలు చేపట్టి నగరపంచాయతీ సిబ్బందికి లంచాలు కట్టి పన్నులు వేయించుకున్నారని చెప్పారు. ప్రభుత్వ జూనియర్ కళాశాల ఎదురుగా రైల్వే ట్రాక్ ఆనుకుని ఉన్న సర్వే నెంబరు 66లో దొంగపట్టాలతో కొంతమంది ఇళ్ల నిర్మాణాలు చేపట్టారని ఫిర్యాదు చేశారు. అలాగే చంద్రబాబు నాయుడు కాలనీలో సర్వే నెంబరు 60లో ప్రభుత్వం 151 ప్లాట్లను మంజూరు చేసింది. అయితే రోడ్డుకి 100 అడుగులు కేటాయించిన నేపథ్యంలో రోడ్డుకు ఆనుకుని ఉన్న పట్టాలను రద్దు చేశారు. ప్లాట్ నెంబర్లు 119, 120 ప్లాట్లలో కొంతమంది తహశీల్దార్ సంతకాలు పోర్జరీ చేసి పట్టాలు సృష్టించి ఇళ్ల నిర్మాణాలు చేస్తున్నారని వీరిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. నగరపంచాయతీలో ప్రభుత్వ స్థలాలపై పోర్జరీ పట్టాలు సృష్టించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు.

పట్టణాల్లో కారణాలు లేకుండా అర్ధరాత్రులు తిరిగితే కేసులు తప్పవు

జిల్లా ఎస్పీ వకుల్ జిందల్

విశాలాంధ్ర - విజయనగరం టౌన్ : జిల్లాలోని కార్పొరేషను, మున్సిపాల్టీల్లో సహేతుకరమైన కారణం లేకుండా అర్ధ రాత్రుళ్ళు బహిరంగంగా తిరిగితే వారిపై కేసులు నమోదు చేయాలని జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ జారీ చేసిన ఆదేశాలతో గత మూడు రోజులుగా పోలీసులు విస్తృతంగా తనిఖీలు చేపడుతున్నారు. శాంతిభద్రతల పరిరక్షణ, నేరాల నియం త్రణకు జిల్లా ఎస్పీ కొన్ని కఠిన నిర్ణయాలు తీసుకోవడంతో పోలీసు అధికారులు, సిబ్బంది అప్రమత్తం అయ్యారు. ఇందులో భాగంగా పట్టణంలోని రైల్వే స్టేషను, ఆర్టీసి కాంప్లెక్స్, మూడు లాంతర్లు, కోట జంక్షన్, బాలాజీ జంక్షన్, దాసన్నపేట, రింగురోడ్డు, కొత్తపేట, ఐస్ ఫ్యాక్టరీ, బొబ్బిలి, నెల్లిమర్ల, రాజాం మున్సిపాల్టీల్లో కొన్ని ముఖ్య ప్రాంతాల్లోను పోలీసులు తనిఖీలు చేపడుతున్నారు. రాత్రి 11గంటల తరువాత వ్యాపారాలు, షాపులు, టిఫిన్ బండ్లు మూసివేసే విధంగా చర్యలు చేపడుతున్నారు. నిబంధనలకు విరుద్ధంగా ఎవరైనా వ్యాపారాలు సాగించినా, సహేతుకమైన కారణం లేకుండా బహిరంగ ప్రదేశాల్లో సంచరించినా వారిపై కేసులు నమోదు చేయడంతోపాటు, వారిని పోలీసు స్టేషనుకు తరలించి, కౌన్సిలింగు నిర్వహిస్తున్నారు. సహేతుకరమైన కారణం లేకుండా పట్టణాల్లో గత మూడు రోజులుగా సంచరిస్తున్న 121మంది పై పోలీసులు కేసులు నమోదు చేసి, వారిని పోలీసు స్టేషనుకు తరలించి, తల్లిదండ్రుల సమక్షంలో వారికి కౌన్సిలింగు నిర్వహిస్తున్నారు. నేరాల నియంత్రణలో భాగంగా ఇప్పటి వరకు రాత్రి గస్తీల్లోను, పెట్రోలింగు నిర్వహించడంలో మౌళికమైన మార్పులను చేపట్టారు. రాత్రి విధులకు వెళ్ళే పోలీసు సిబ్బందికి సంబంధిత పోలీసు అధికారులు సమావేశమై, రాత్రి గస్తీలో వారు నిర్వహించాల్సిన విధుల పట్ల వారికి దిశా నిర్దేశం చేస్తున్నారు. ఇందులో భాగంగా ఆయా బీటు పరిధిలోని ప్రభుత్వ కార్యాలయాలు, బ్యాంకులు, పాయింటు పుస్తకాలుగల ప్రాంతాలను తప్పనిసరిగా సందర్శించే విధంగా చర్యలు చేపట్టారు. అంతేకాకుండా, ఆయా బీటు పరిధిలో నివసించే హిస్టరీ షీట్లు కలిగిన వ్యక్తులు కదలికలను కూడా గమనించాలని, ఆయా వివరాలను బీటు పుస్తకంలో నమోదు చేయాలని, అనుమానస్పద వ్యక్తులను ప్రశ్నించి, వారి వివరాలు పూర్తిగా తెలుసుకున్న తరువాతనే విడిచిపెట్టాలని జిల్లా ఎస్పీ ఆదేశించారు. నేరాల నియంత్రణలో భాగంగా జిల్లాలో వివిధ ప్రాంతాల్లో పెట్రోలింగు తిరిగే వాహనాలను, బీటు పర్యవేక్షణ అధికారులను నిరంతరం రాత్రుళ్ళు అప్రమత్తం చేయాలని పోలీసు కంట్రోల్ రూం సిబ్బందిని ఆదేశించారు. అంతేకాకుండా, అవసరమైన సమయాల్లో ఆకస్మికంగా వాహన తనిఖీలు చేపట్టే విధంగా చర్యలు చేపట్టారు. జిల్లా ఎస్పీగా బాధ్యతలు చేపట్టిన గత 25 రోజుల నుండి బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించిన వారిపై 1650 కేసులు, మద్యం సేవించి వాహనాలు నడిపే వారిపై 552 కేసులు నమోదు చేసినట్లుగా జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ తెలిపారు.

జాతీయ జెండా...జాతికే స్ఫూర్తి : మున్సిపల్ కమిషనర్ లాలం రామలక్ష్మి

విశాలాంధ్ర - బొబ్బిలి : జాతీయ జండా భారత జాతికే స్ఫూర్తిదాయకమని ,ప్రతియింటిపై జాతీయ జండాను ఎగురవేసి స్వాతంత్ర్య స్ఫూర్తిని పొందాలని కారుణ్య ఫౌండేషన్ చైర్మన్, రోటరీ జిల్లా చైర్మన్ జె సి రాజు అన్నారు. హర్ ఘర్ తిరంగా కార్యక్రమంలో కారుణ్య ఫౌండేషన్ ఆధ్వర్యంలో జాతీయ జండాలను పంపిణీ చేసే కార్యక్రమాన్ని మంగళ వారం పురపాలక సంఘ కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ సావు మురళి కృష్ణరావు, మున్సిపల్ కమీషనర్ లాలం రామ లక్ష్మిలకు ముందుగా జాతీయ జండాలను అందించారు. అనంతరం సిబ్బందికి జండాలను అందించారు ఈ సందర్భంగా మున్సిపల్ కమీషనర్ లాలం రామలక్ష్మి మాట్లాడుతూ ప్రపంచ దేశాల్లో వ్యక్తికి గుర్తింపు తెచ్చేది జాతీయ జండానేన దాన్ని ప్రతి భారతీయుడు త్రికరణ శుద్ధిగా గౌరవించాలని తెలిపారు. సిబ్బంది రవికుమార్, ప్రసాద్, సునీల్, సురేష్, సింహాచలం తదితరులు పాల్గొన్నారు.

ఇళ్ల నిర్మాణంలో పురోగతి చూపాలి

జిల్లా కలెక్టర్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్



విశాలాంధ్ర - విజయనగరం : ఇళ్ల నిర్మాణంలో ప్రతిరోజూ పురోగతి ఉండాలని, రోజుకు 195 ఇళ్లకు తక్కువ కాకుండా ప్రగతి (స్టేజ్ కన్వర్షన్) చూపించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ఆదేశించారు. గృహనిర్మాణంపై కలెక్టరేట్ సమావేశ మందిరంలో మంగళవారం సాయంత్రం సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఇళ్ల నిర్మాణ ప్రగతిపై కలెక్టర్ అసంతృప్తిని వ్యక్తం చేశారు. ఇళ్ల నిర్మాణంలో ఇకనుంచీ ప్రతిరోజూ పురోగతి చూపించాలని కలెక్టర్ ఆదేశించారు. ఇంకా జిల్లాలో 11,191 ఇళ్ల నిర్మాణం నేటికీ ప్రారంభం కాలేదని, వీటి నిర్మాణ పనులను వెంటనే ప్రారంభించేందుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రతీ ఏఈ రోజువారీ ప్రగతి చూపించాలని, ఇకనుంచీ ఏఈల వారీగా కూడా సమీక్షించడం జరుగుతుందని చెప్పారు. గత వారం రోజుల్లో పురోగతి కనిపించకపోవడంపై ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. గృహనిర్మాణశాఖలో తగినంత మంది సిబ్బంది ఉన్నప్పటికీ, ఎందుకు పురోగతి కనిపించడం లేదని ప్రశ్నించారు. నిధులు తగినన్ని అందుబాటులో ఉన్నాయని, బిల్లులు చెల్లించడంలో ఆలస్యం ఉండదని చెప్పారు. ఇకనుంచీ వారానికి 1365 ఇళ్లు స్టేజ్ కన్వర్షన్ జరగాలని స్పష్టం చేశారు. లక్ష్యాలను సాధించని డిఇలు, ఏఈలపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మంజూరైన వాటిలో ఇంకా 38,671 ఇళ్లు వివిధ స్థాయిల్లో ఉన్నాయని, వాటిని వీలైనంత వేగంగా పూర్తి చేయాల్సి ఉందని కలెక్టర్ తెలిపారు. సమీక్షా సమావేశంలో జిల్లా గృహనిర్మాణశాఖ పిడి శ్రీనివాసరావు, డిఇలు, ఏఈలు పాల్గొన్నారు.

అన్న కాంటీన్లకు విరాళం

విశాలాంధ్ర - విజయనగరం : అన్న కాంటీన్ల కోసం కడియాల నరసింహారావు 50 వేలు, పి.సీతారామ రాజు 20 వేలు చొప్పున విరాళాలను జిల్లా కలెక్టర్ డా.బి.ఆర్.అంబేద్కర్‌ను కలసి మంగళవారం చెక్కులను అందజేశారు. ఈ చెక్కులను స్థానిక శాసన సభ్యులు పూసపాటి అదితి విజయలక్ష్మి గజపతి రాజు సమక్షం లో అందజేశారు. ఇంతవరకు అన్న కాంటీన్ల కోసం 25 మంది దాతలు 5 లక్షల 48 వేల 253 రూపాయలను అందజేసినట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు.

చంద్రబాబు చిత్రపటానికి పాలాభిషేకం

విశాలాంధ్ర - రాజాం : రేషన్ డీలర్ల సమాఖ్య రాష్ట్ర అధ్య క్షుడు దివి లీలా మాధవరావు ఆదేశాల మేరకు రాజాంలోని రేషన్ డీలర్ల అసోసియేషన్ ఆధ్వర్యంలో రేషన్ డీలర్లు ముఖ్య మంత్రి చంద్రబాబు చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. స్వీట్లు పంచి తమ ఆనందాన్ని పంచుకున్నారు. సీఎంతో పాటు ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, పౌరసరఫరాలశాఖ మంత్రి మనోహర్ కు కృతజ్ఞతలు తెలిపారు. రేషన్ డీలర్ల వ్యవస్థకు పూర్వ వైభవం తెచ్చే ప్రకటన చేసినందుకు ధన్యవాదాలు తెలుపుతూ హర్షం వ్యక్తం చేశారు. ఐదేళ్ల వైకాపా పాలనలో తమంతా ఆదాయ మార్గాలు కోల్పోయి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నామన్నారు. గత ఐదేళ్లుగా వైఎస్సార్సీపీ ప్రభుత్వం రేషన్ డీలర్ల వ్యవస్థను నాశనం చేసిందని విమర్శించారు. జగన్ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో సమస్యలు ఎన్నోసార్లు చెప్పేందుకు ప్రయత్నం చేసినా అవకాశం ఇవ్వకుండా తమ గొంతు నొక్కారని విమర్శించారు. త్వరగా రాష్ట్రంలో రేషన్ పంపిణీ పాత విధానంలో చేపట్టాలని కూటమి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

టీటీడీ ఆధ్వర్యంలో శ్రావణమాస మహోత్సవాల

విశాలాంధ్ర - విజయనగరం టౌన్ : తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఆధ్వర్యంలో విజయనగరం మన్యం జిల్లాలలో శ్రావణమాస మహోత్సవాలను నిర్వహిస్తున్నట్లు టీటీడీ హిందూ ధర్మ ప్రచార పరిషత్ ప్రోగ్రామింగ్ అధికారి జె.శ్యాంసుందర్ తెలిపారు. మంగళవారం దీనికి సంబంధించిన ఫ్లెక్సీ బోర్డును స్థానిక టీటీడీ కల్యాణ మండపంలో ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రావణమాసం సందర్భంగా ఈ నెల 16న స్థానిక టీటీడీ కల్యాణ మండపంలో సామూహిక కుంకుమార్చన కార్యక్రమం, 19న సోమవారం శ్రావణ పౌర్ణమి సందర్భంగా శ్రీవారి శ్రవణా నక్షత్రం కళ్యాణం స్థానిక టీటీడీ కల్యాణ మండపంలో జరుగునన్నారు. అదేవిధంగా ఈనెల 27న శ్రీ కృష్ణాష్టమి సందర్భంగా గోపూజ కార్యక్రమం పార్వతీపురం మన్యం జిల్లా అడ్డాపసీలలో ఉన్న శ్రీరామాలయంలో జరుగునని వీటితోపాటు పలు కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. శ్రావణమాసం సందర్భంగా టీటీడీ, హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఆధ్వర్యంలో జరిగే ఈ కార్యక్రమాలలో భక్తులంతా పాల్గొనాలన్నారు.ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు పివి నరసింహాచార్యులు, అమ్మానాన్న సేవా సంస్థ కార్యదర్శి జివి తిరుపతిరావు, బుచ్చి శాస్త్రి తదితరులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కారం కోసం విధిగా గ్రామసభలు నిర్వహించాలి

నెల్లిమర్ల ఎమ్మెల్యే లోకం నాగమాధవి

విశాలాంధ్ర - నెల్లిమర్ల : గ్రామాలలో సమస్యలు పరిష్కారం కోసం విధిగా గ్రామ సభలు నిర్వహించాలని ఎమ్మెల్యే లోకం నాగమాధవి వెల్లడించారు. నెల్లిమర్ల మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ అంబళ్ల సుధారాణి అధ్యక్షతన మంగళవారం నిర్వహించిన సర్వసభ్య సమావేశంలో ఆమె పాల్గొన్నారు. వివిధ విభాగాల అధికారులతో పలు అంశాలపై సమీక్షించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆగస్టు 15వ తేదీన అన్ని గ్రామాల్లో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు నిర్వహించాలన్నారు. అలాగే గ్రామాల్లో సమస్యల పరిష్కారం కోసం తప్పనిసరిగా గ్రామసభలు నిర్వహించాలని సూచించారు. అపరిష్కృతంగా ఉన్న రెవెన్యూ సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ప్రభుత్వం ఈనెల 16 నుంచి రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తోందన్నారు. రైతులంతా వినియోగించుకునేలా అధికారులు అవగాహన కల్పించాలని కోరారు. గత ప్రభుత్వంలో మంజూరై, అసంపూర్తిగా ఉన్న ఇళ్లకు సైతం బిల్లులు మంజూరు చేస్తామని ఎమ్మెల్యే చెప్పారు. వచ్చే ఏడాదిలోనే కొత్తగా ఇళ్ళు మంజూరుచేసే ప్రక్రియ ప్రారంభమవుతుందని, అప్పటివరకు ఎవరూ నిర్మాణాలు చేపట్టవద్దని సూచించారు. ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులకు ఇతర విధులు అప్పగించకుండా, బోధనకే పరిమితం చేసే విధంగా తమ ప్రభుత్వం చర్యలు చేపడుతుందన్నారు. ఈ విషయమై ఇప్పటికే సీఎం చంద్రబాబుకు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కు వివరించామని పేర్కొన్నారు. ఎమ్మెల్సీ డాక్టర్ పెనుమత్స సురేష్ బాబు మాట్లాడుతూ సమస్యల పరిష్కారానికి అధికారులు గ్రామాల్లో అందుబాటులో ఉండాలని సూచించారు. సమావేశంలో ఎంపీడీఓ జి రామారావు, తహశీల్దార్ సుదర్శనరావు పాల్గొన్నారు.

ప్రకృతి వ్యవసాయం పట్ల రైతులకు అవగాహన

విశాలాంధ్ర - లక్కవరపుకోట : ప్రకృతి వ్యవసాయం పెట్టడం రైతులకు అవగాహన చేయడం జరిగిందనిసబల స్వచ్ఛంద సంస్థ ప్రతినిధి ఎన్ఎఫ్ఏ అనిత తెలిపారు మంగళవారం విలేకరులతో మాట్లాడుతూ చందలరు క్లస్టర్ పరిధిలో మార్లపల్లి గ్రామంలో దశ పర్ణి కషాయం తయారు చేయడం విధానం తెలిపారు ఒక ట్యాంక్ నీటిలో ఒక లీటరు దసరాన్ని కషాయం కలిపి వారి పంటలపై స్ప్రే చేయాలని అన్నారు దశపర్ణి కషాయం తయారీకి 40 రోజులు సమయం పడుతుందని అన్నారు ప్రతి యూనిట్ కి 300 లీటర్లు తయారు చేసుకోవచ్చని అన్నారు. ఈ దశపర్ణ కషాయం వారి పంటలు ఇతర పంటలకు ఉపయోగించుకోవచ్చు అని అన్నారు దీనివలన పీడ పీడలో నాశనం అవుతాయని తెలిపారు. రసాయనక ఎరువులు వాడటం వలన పంట ఆరోగ్యం దెబ్బతిని పాడవుతుందన్నారు వాడటం వలన కంట ఆరోగ్యంగా ఉంటుందని ఈ పంటపల సాయం ఆహారంగా తీసుకుంటే మనుషులు ఆరోగ్యంగా ఉంటారని అన్నారు మండలంలోని అన్ని గ్రామాలలో రైతులు ఈ ప్రకృతి వ్యవసాయ విధానాన్ని వినియోగించుకోవాలని తెలిపారు అన్నిచోట్ల తమ సంస్థ ప్రతినిధులు ఉన్నారని వారి సలహాలు సూచనలు తప్పక పాటించి సేంద్రియ వ్యవసాయాన్ని వాడుకోవాలని తెలిపారు కార్యక్రమంలో మాస్టర్ ట్రైనింగ్ కోటి బాబు. యూనిట్ ఇన్చార్జి బి.లక్ష్మి. బి జానకి, వై.గాయత్రి, రాధిక, లక్ష్మి, రమణమ్మ, రాజేశ్వరి, జై భవాని, రామలక్ష్మి, రైతులు పాల్గొన్నారు

సీతంలో క్యాంపస్ టు కార్పొరేట్ కార్యశాల

విశాలాంధ్ర - విజయనగరం టౌన్ : స్థానిక గాజులరేగ పరిధిలోగల సీతం ఇంజనీరింగ్ కళాశాలలో మొదటి సంవత్సరం విద్యార్థులకు ఇండక్షన్ ప్రోగ్రామ్‌లో భాగంగా మంగళవారం మెంటార్, లైఫ్ కోచ్, హెచ్.ఆర్.డి ట్రైనర్, రచయిత ఉదయ్ కుమార్ అలజంగి ముఖ్య అతిథిగా విచ్చేశారు. సందర్భంగా ఆయన విద్యార్థులు ఉద్దేశించి మాట్లాడుతూ విద్యార్థుల యొక్క డిఫరెంట్ మైండ్ సెట్ ఎలా ఉంటుందో వివరించి వారికి ప్రేరణ కల్పించారు. విద్యార్థుల వికాసానికి వినికిడి నైపుణ్యాలు, స్వీయ అవగాహన ఏ విధంగా ఉపయోగపడుతుందో ఉదాహరణలతో సహా వివ రించారు. అలాగే విద్యార్థులలో సామాజిక నైపుణ్యాలు, శారీరక మానసిక శక్తుల గురించి మరి కొన్ని పద్ధతులతో విద్యార్థులలో అవగాహన కల్పించి ప్రోత్సహించారు. రాండమ్ రీ కాలింగ్" పేరిట ఇద్దరు స్కూల్ విద్యార్థులను స్టేజిపై కళ్లకు గంతలు కట్టి సుమారు 20 పదాలను శ్రోతలతో చెప్పించి వాటిని చూడకుండా యాదృచ్ఛికంగా ఆఇద్దరు విద్యార్థులతో చెప్పించి మైండ్ పవర్ ఎలా ఉంటుందో తెలియజేశారు. విద్య కార్పొరేట్ ఉద్యో గాలలో ఎలా అభివృద్ధి చెంది వాటిని సాధించాలో వివరించి విద్యార్థులు సామాజిక ఒత్తిడిని ఎలా అధిగమించాలో అవగాహన పెంపొందించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు మరియు మొదటి సంవత్సరం విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యార్థులకు ఆటల పోటీల నిర్వహణ

విశాలాంధ్ర - శృంగవరపుకోట : కోట మండల కేంద్రంలో లో వున్నా ప్రభుత్వ హాస్టల్స్ లో వున్నా విద్యార్థులకు ఆగష్టు 15 స్వతంత్ర దినోత్సవ సంద ర్భంగా ఆటలా పోటీలు నిర్వహించడం జరిగింది. దీనిలో స్థానికంగా వున్నా సంక్షేమ హాస్టల్ విద్యా ర్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కమిటీ సభ్యులు చరణ్ రమేష్ మాట్లాడుతూ విద్యార్థుల సమస్యల పై పోరాటాలు చేయడమే కాకుండా వివిధ సేవా కార్యక్రమాలు బహుముఖ కార్యక్రమాలు వంటివి నిర్వహించడం హించడం జరుగుతుంది.అదేవిధంగా విద్యార్థులు చదువుతో పాటు ఆటలా పట్ల ఆసక్తి పెంపోందించుటకు ప్రతీ సంవత్సరం ఆధ్వర్యంలో ఆటలా పోటీలు నిర్వహిస్తుంది.విద్యార్థులకు క్రీడాల పట్ల ఆశక్తి వున్నా ప్రభుత్వాలు ప్రోత్సాహం లేక పోవడంతో మనదేశం తరాతరాలుగా క్రీడారంగంలో వెనుకబడి పోతుందని అన్నారు. కావున ప్రభుత్వం స్పందించి పాఠశాలల్లో రోజు ఎలాగైతే పాఠాలు భోదిస్తారో, అలాగే ప్రతీ రోజు ఆటల ఆడేందుకు అవకాశం కల్పిస్తారని కోరారు.అనంతరం ఆటలా పోటీలలో విజేతలుగా నిలిచినా వారికీ %ూ. ఖఞ% మండల కార్యదర్శి రమేష్, మండల కమిటీ సభ్యుడు చరణ్ అదేవిధంగా మండల కమిటీ సభ్యులు అభినందనలు తెలియజేసారు.ఈ సందర్భంగా జిల్లా కమిటీ సభ్యురాలు అప్పలమ్మ మండల కమిటీ సభ్యులు రత్న, చరణ్, కార్తీక్, చైతన్య పాల్గొన్నారు.

సత్య డిగ్రీ మరియు పీజీ కళాశాలలో ముగిసిన జాబ్ మేళా



విశాలాంధ్ర - విజయనగరం టౌన్ : స్థానిక తోట పాలెం లో గల సత్య డిగ్రీ అండ్ పీజీ కళాశాలలో మంగళవారం సత్య కళాశాల, క్రిస్టల్ మేనేజ్మెంట్ సర్వీసెస్, విశాఖ పట్నం వారి సంయుక్త ఆధ్వర్యంలో శ్రీ కృష్ణ ఫార్మా స్యూటికల్ ప్రైవేటు లిమిటెడ్, అరబిందో ఫార్మా కంపెనీ లు ప్రొడక్షన్ విభాగంలో ఉద్యోగాలకు ఇంటర్వ్యూ లను నిర్వహించారు. ఈ ఎంపిక ప్రక్రియ కంపెనీ డిప్యూటీ మేనేజర్లు ఎ.వీరభద్రరావు, రాజ శేఖర్ రెడ్డి, ఎగ్జిక్యూటివ్ హెచ్ ఆర్ ఓ. మారేశ్వర రావు, రిక్రూట్ మెంట్ హెడ్ ఆర్. విజయ కృష్ణ విచ్చేసారు. స్క్రీనింగ్ టెస్ట్, పర్సనల్ ఇంటర్వ్యూలను నిర్వహించి అభ్యర్థులను ఎన్నుకున్నారు. మొత్తం 170 మంది అభ్యర్థులు ఈ ఇంటర్వ్యూ లకు హాజరు కాగా 41 మందిని ఎంపిక చేసారు. ఈ కార్యక్రమంలో అభ్యర్థులతో కళాశాల సంచాలకులు డాక్టర్ ఎం శశి భూషణ రావు మాట్లాడుతూ ఉద్యోగాలు పొందడం చాలా కష్టంగా వున్న నేపథ్యం లో వచ్చిన ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, ఎక్కడ ఉద్యోగం వచ్చిన జాయిన్ అయిపోవాలని అప్పుడే ఎక్సపిరియన్స్ వచ్చి ఇంకా మంచి అవకాశాలను దక్కించుకుంటారు అని అన్నారు.కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎంవి.సాయి దేవ మణి ఆధ్వర్యంలో ఈ జాబ్ మేళా ను నిర్వహించటం జరిగింది.

గ్రామ అభివృద్ధిలో సర్పంచులదే కీలక పాత్ర : పంచాయతీరాజ్ అసిస్టెంట్ కమిషనర్ కృష్ణమోహన్

విశాలాంధ్ర - చీపురుపల్లి : గ్రామ అభివృద్ధిలో పంచాయతీ సర్పంచులదే కీలక పాత్ర అని ఏపీ రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ అసిస్టెంట్ కమిషనర్ ఈ కృష్ణమోహన్ అన్నారు. ఈనెల 12 నుండి చీపురుపల్లి మండల పరిషత్ కార్యా లయంలో పంచాయతీ సర్పంచ్ కార్యదర్శులు క్లాత్ మిత్రాలకు జరుగుతున్న శిక్షణ తర గతులను మంగళవారం ఆయన సందర్శించారు. ప్రతి పంచాయతీ ప్రగతి పథంలో ముం దుండాలన్న రాష్ట్ర పాలకుల లక్ష్యానికి అనుగుణంగా ప్రతి ఒక్క సర్పంచ్ కార్యదర్శులు పంచాయతీల అభివృద్ధి పైన దృష్టి సారించడానికి ఈ శిక్షణ తరగతులు దోహదపడతాయన్నారు. పంచాయతీల వారీగా అభివృద్ధి పనులకు సంబ ంధించి ప్రణాళికలను తయారు చేయాలన్నారు. ప్రత్యేకించి పారిశుధ్యం, వీధి దీపాల నిర్వహణ, పొడి చెత్త తడి చెత్త సంపద కేంద్రాల నుండి సంపద ఏవిధంగా తయారు చేయాలన్న అంశంపై శిక్షణ తీసుకుని వారికి వివరించారు. ఈ సందర్భంగా శిక్షణలో ఉన్న సర్పంచులు కార్యదర్శులు క్లాత్ మిత్రాలు నీ సంయుక్తంగా చీపురుపల్లి మేజర్ పంచాయతీ ఆధ్వర్యంలో స్థానిక లావేరు రోడ్లో ఏర్పాటుచేసిన తడి చెత్త పొడి చెత్త సంపద తయారీ కేంద్రాన్ని పరిశీ లించారు. ఈ సందర్భంగా క్లాత్ మిత్రాలను ఉద్దేశించి ఎస్ డబ్ల్యు పిసిపి విధంగా నడప బడు చున్నది, పరికరాలను ఏ విధంగా ఉపయోగించు కున్నది అడిగి తెలుసుకున్నారు. చీపురుపల్లి మేజర్ పంచాయతీ పరిధిలో ఏర్పాటుచేసిన షెడ్యూల్ నిర్వహణ పనితీరును ఈ సందర్భంగా ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో చీపురు పల్లి మేజర్ పంచాయతీ సర్పంచ్ మంగళగిరి సుధారాణి, ఈవో పీఆర్డికే అన్నపూర్ణ దేవి, పలు పంచాయతీలు సర్పంచులు కార్య దర్శులు తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర
పేజి : 2
విజయనగరం
బుధవారం 14, ఆగస్టు 2024

సామూహిక కుంకుమార్చనలు

విశాలాంధ్ర - విజయనగరం టౌన్ : శ్రావణమాసం రెండో మంగళవారం సందర్భంగా శ్రీ పంచముఖ ఆంజనేయ స్వామి వారి దేవాలయం వద్ద 'మాఇంటికి రావమ్మా మహాలక్ష్మి' పేరిట సామూహిక కుంకుమార్చనలు దుప్పాడ శ్రీక్షేత్రం వేద పండితులు ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. 108 మంది సువాసినీలు లక్ష్మీ సహస్రనామ స్తోత్రములు పఠించారు. ప్రోజెక్టు చైర్మన్ పెంటపాటి ముత్యాలు, కన్వీనర్ కామరాజు, బొడ్డు పండు తదితరులు పర్యవేక్షణలో కార్యక్రమం కన్నుల పండువగా నిర్వహించారు.

డ్రైనేజి , తాగు నీటి సమస్యలను వెంటనే పరిష్కరించాలి

కార్పొరేషన్ అధికారులతో
జిల్లా కలెక్టర్ డా.బి.ఆర్.అంబేద్కర్

విశాలాంధ్ర - విజయనగరం : విజయనగరం మున్సిపల్ కార్పొరేషన్ పరిధి లో నున్న మురుగునీటి సమస్య , తాగునీటి సమస్య, విద్యుత్ తదితర అత్యవసర సమస్యలను వెంటనే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ డా.బి.ఆర్.అంబేద్కర్ ఆదేశించారు. వంద రోజుల, ఏడాది ప్రణాళికలు తయారు చేసినప్పటికీ మున్సిపాలిటీ పరిధి లో అత్యవసరంగా చేపట్టవలసిన కార్యక్రమాలు కొన్ని ఉంటాయని, వాటిని వెంటనే పరిష్కరించాల్సి ఉంటుందని కలెక్టర్ స్పష్టం చేసారు. మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరం లో స్థానిక శాసన సభ్యులు అదితి విజయలక్ష్మి గజపతిరాజు తో కలసి మున్సిపల్ కార్పొరేషన్ అధికారులతో కలెక్టర్ సమీక్షించారు. ముందుగా శాసన సభ్యులు అదితి మాట్లాడుతూ నగరం లో డ్రైనేజి సమస్య ఎక్కువగా ఉందని ప్రజల నుండి అనేక ఫిర్యాదులు అందుతున్నాయని తెలిపారు. అదే విధంగా 21, 22 , 23 వార్డు లలో కులాయిలలో బురద నీరు వస్తోందని, మున్సిపల్ పరిధి లో ఉన్న పాఠశాలలలో పారిశుద్యం , మధ్యాహ్న భోజనం మెరుగుపడాల్సి ఉందని , స్టూడెంట్స్, టీచర్స్ నిష్పతి కూడా తేడా ఉందని , పబ్లిక్ టాయిలెట్స్ నిర్వహణ అధ్వాన్నంగా ఉందని, వీధి లైట్లు కొన్ని చోట్ల వెలగడం లేదని అంబటి సత్రం వద్ద డ్రైనేజి, రహదారి , మెడికల్ కళాశాలకు వెళ్ళే దారిలో వద్ద విద్యుత్ లైట్ లు తదితర సమస్యలను అధికారుల దృష్టికి తీసుకు వచ్చారు. కలెక్టర్ స్పందిస్తూ మున్సిపాలిటీ లో మొత్తం డ్రైనేజి వ్యవస్థను అధ్యయనం చేసి ఎక్కడెక్కడ, ఏ మేరకు మరమ్మతులు అవసరం ఉన్నదీ వ్యక్తిగతంగా తనిఖీ నిర్వహించి సోమవారం లోగా ఏక్షన్ ప్లాన్ తో నివేదిక నివ్వాలని మున్సిపల్ కమీషనర్ మల్లయ్య నాయుడుకు ఆదేశించారు. అక్టోబర్ 2 లోగా నగరం లో ఎక్కడా డ్రైనేజి సమస్య లేకుండా పరిష్కరించాలని అన్నారు. నీటి ట్యాంక్ లను ప్రతి 15 రోజులకు ఒక సారి శుభ్ర పరచాలని సూచించారు. మున్సిపల్ అధికారులు వారం లో కనీసం 2 పాఠశాలలను తనిఖీ చేసి మద్యాహ్న భోజన పథకాన్ని , పారిశుధ్యాన్ని తనిఖీ చేయాలనీ డి.ఈ.ఓ ప్రేమ కుమార్ కు ఆదేశించారు. డ్రైనేజి ల పై నున్న ఆక్రమణల వలనే మురుగు ప్రవహిస్తోందని, ఆక్రమణలను తొలగించాలని శాసన సభ్యులు కోరగా వెంటనే ఆక్రమణలు గుర్తించి తొలగించాలని కలెక్టర్ కమీషనర్ కు ఆదేశించారు. పబ్లిక్ టాయిలెట్స్ నిర్వహణ కోసం పబ్లిక్ ప్రైవేటు భాగస్వామ్యం తో చేపట్టాలని, అందుకు తగు ప్లాన్ చేయాలనీ కలెక్టర్ తెలిపారు. అంబటి సత్రం వద్ద నున్న ఎలక్ట్రికల్ పోల్స్ తొలగించాలని, ఎలక్ట్రికల్ ఎస్.ఈ లక్ష్మణ రావు కు తెలిపారు. డ్రైనేజి వెంటనే నిర్మించాలని ఆర్ అండ్ బి ఎస్.ఈ విజయ్ రత్నం కు సూచించారు. ఈ సమావేశం లో మున్సిపల్ హెల్త్ ఆఫీసర్ కొండపల్లి సాంబమూర్తి, పబ్లిక్ హెల్త్ ఈ ఈ దక్షిణా మూర్తి, డి.ఈ అప్పారావు, ఇతర విభాగాల అధికారులు హాజరైనారు.

పురిటిపెంట రైల్వే గేట్ వద్ద ప్లై ఓవర్ నిర్మించాలని ఎంపీకి వినతి

విశాలాంధ్ర - గజపతినగరం : గజపతినగరం నుండి పురిటిపెంట మెంటాడ ఆంధ్ర వెళ్లే రోడ్డు మార్గంలో పురిటిపెంట రైల్వే గేటు వద్ద ప్లై ఓవర్ నిర్మించాలని సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు జిశ్రీనివాస్ కోరారు విజయనగరం కలెక్టరేట్లో ఎంపీ ఎలిసెట్ అప్పలనాయుడు కి కలసి వినతి పత్రం అందజేశారు రైల్వే గేటు పడేటప్పుడు ఆ మార్గం గుండా వెళ్లే వాహనదారులు పాదచార్యులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు అలాగే 108 లో వెళుతున్న పేషెంట్లు ఇబ్బందులకు గురవుతున్నారన ఆరోపించారు తక్షణమే పరిశీలించి ప్లై ఓవర్ నిర్మించాలని కోరారు ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు రాకోటి రాములు రాంబాబు పాల్గొన్నారు.

500 అడుగుల జాతీయ జెండాతో భారీ ర్యాలీ

విశాలాంధ్ర - గజపతినగరం : ప్రజల్లో దేశభక్తిని పెంపొందించడానికి భారీ ర్యాలీని చేపట్టడం జరిగిందని బిజెపి రాష్ట్ర కార్యదర్శి రెడ్డి పావని అన్నారు అలాగే మహానుభావుల త్యాగఫలం తో స్వాతంత్రం లభించింది అన్నారు మంగళవారం 78వ స్వాతంత్ర దినోత్సవం పురస్కరించుకొని గజపతినగరం లో 500 అడుగుల జాతీయ జెండాతో సాయి సిద్దార్థ కళాశాల నుండి స్థానిక నాలుగు రోడ్ల జంక్షన్ వరకు భారీ ర్యాలీగా విద్యార్థిని విద్యార్థులతో మేధావులు ర్యాలీ నిర్వహించారు ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు మండల పార్టీ అధ్యక్షులు అరిసెట్టి ఏడుకొండలు నియోజకవర్గం కన్వీనర్ సరిది దుర్గాప్రసాద్ రాష్ట్ర ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు ఉప్పల ఈశ్వరరావు మండపాక భారతి తదితరులు పాల్గొన్నారు.

ఎస్.కోట గోతులు పడ్డ రోడ్లతో వాహనదారుల అవస్థలు

విశాలాంధ్ర - శృంగవరపుకోట : శృంగవరపుకోట పట్టణ కేంద్రంలో స్థానిక దేవి జంక్షన్ వద్ద రోడ్లు పెద్ద ఎత్తున దెబ్బతిన్నడంతో వాహనదారులు రాకపోకలు బహు కష్టంగా మారింది ఇటీవల పడిన వర్షాలకు మరమ్మత్తులు చేసినటువంటి రోడ్డుకు అదే స్థానంలో మళ్లీ రోడ్లకు గుంతలు ఏర్పడడంతో తిరిగి మరమ్మత్తులు నిర్వహించవలసిందిగా సంబంధించిన అధికారులు స్పందించి రోడ్లను బాగు చేయవలసిందిగా వాహనదారులు కోరుతున్నారు ఈ రహదారి అరకు మరియు విశాఖపట్నం వెళ్లే ప్రధాన రహదారి కావడంతో ఇటీవల కాలంలో నిర్వహించబోతున్న అరుకు హైవే కు వెళ్లవలసిన సిమెంటు సున్నము అతి భారీ వాహనాలలో తరలిస్తున్నారు వీటి వలన రోడ్లు మరింత దెబ్బతింటున్నాయి కనుక ఈ సమస్యను పరిష్కరించాలని ప్రజలు వాపోతున్నారు.

జూట్ పరిశ్రమ సమస్యలను పరిష్కరించండి
కేంద్రమంత్రి కింజరాపునకు కిమిడి వినతి

విశాలాంధ్ర - చీపురుపల్లి : ఆంధ్ర ప్రదేశ్ జూట్ అసోసియేషన్ ప్రతినిధులతో విజయనగరం జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు కిమిడి నాగార్జున ఢిల్లీలో కేంద్ర మంత్రి వర్యులు రామ్ మోహన్ నాయుడుని కలిశారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో జూట్ పరిశ్రమలు ఎదుర్కొం టున్న తీవ్రమైన సమస్యలను కిమిడి కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు దృష్టికి తెచ్చారు.. రాష్ట్రంలో జూట్ పరిశ్రమలు ఎదుర్కొంటున్న అతి తీవ్రమైన సమస్యలను కేంద్ర మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడుకి కిమిడి వివరించారు. రాష్ట్రంలో గల జూట్ పరిశ్రమల సమస్యలను కేంద్రం చెయ్యగలిగిన సహాయ సహకారాలు అందించే విధంగా ప్రయ త్నం చేసి పరిష్కారమునకు సహకరించాలని కిమిడి కేంద్ర మంత్రిని కోరారు. అందుకు కేంద్ర మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు సానుకూలంగా స్పందించి ఉత్తరాంధ్రలో పరిశ్రమలు బాగు కోసం బాధ్యత తీసుకుంటానని, సంబంధిత శాఖ మంత్రివర్యులతో మాట్లాడుతానని చెప్పినట్లు కిమిడి తెలిపారు.

స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా నషా ముక్తి భారత్ అభియాన్

విశాలాంధ్ర - విజయనగరం టౌన్ : జేఎన్టీయూ- గురజాడ విజయనగరం కాలేజ్ ఆఫ్ ఇంజినీ రింగ్లో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా నషా ముక్తి భారత్ అభియాన్ కార్యక్రమాన్ని వికసిత్ భారత్ కా మంత్రి , "భారత్ కో నషాసే స్వతంత్ర"అనే "థీమ్"" తో కార్య క్రమాన్ని జేఎన్టీయూ గురజాడ విజయనగరం వైస్ - ఛాన్సలర్ (ఇంఛార్జ్) ప్రొఫెసర్ డి.రాజలక్ష్మి ప్రారంభించారు.. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, యువత దురాలవాట్లకు దూరంగా ఉండి, యువశక్తిని కాపాడు కోవసిన బాధ్యత మనందరి ముందు ఉందని, విద్యార్థినీ, విద్యార్థులకు ప్రబోధించారు..ఈ కార్యక్రమానికి రిజిస్ట్రార్ ప్రొఫెసర్ జి.జయసుమ, కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్. కే. శ్రీ కుమార్, డైరెక్టర్లు మరియు టీచింగ్ నాన్ - టీచింగ్ సిబ్బంది పాల్గొన్నారు. ఈ కార్యక్రమం ఎన్.ఎస్.ఎస్ విభాగము ఆధ్వర్యంలో నిర్వహించ బడింది..నషాముక్తి భారత్ అభియాన్ను 78 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలలో భాగంగా జేఎన్టీయూ జీవి ఇంజనీరింగ్ కాలేజీ ఘనంగా నిర్వహించింది.ఈ కార్యక్రమంలో భాగంగా కళాశాలలోని అన్ని విభాగాలు, తరగతి లలో ప్రతిజ్ఞ నిర్వహించారు. దీనిని యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ (ఇన్చార్జ్), రిజిస్ట్రార్, ప్రిన్సిపాల్, వైస్-ప్రిన్సిపాల్ పర్యవేక్షించారు.ఎన్ఎస్ఎస్ యూనిట్ అధ్వర్యంలో "ఫ్లాష్ మాబ్"ను 'నషా ముక్త అభియాన్ భారత్' వేడుకగా నిర్వహించారు. ఈ ఫ్లాష్ మాబ్ లో డ్రగ్స్ తీయడం వల్ల యువత యే విధంగా నిర్వీర్యం అవుతుందో, యే విధమైన దుష్ఫలితాలు అనుభ విస్తున్నారో వివరించారు. షాముక్తి అభియాన్ భారత్ కార్యక్రమంలో భాగంగా పట్టణంలో మయూరి జంక్షన్ నుండి కోట వరకు స్థానిక పోలీస్ డిపార్ట్మెంట్ వారి సమన్వయంతో ర్యాలీ నిర్వహించారు.

ఈ నెల 17వ తేదీన ఏపీయూడబ్ల్యూజే ఆవిర్భావ వేడుకలు....!

విశాలాంధ్ర - విజయనగరం టౌన్ : ఈ నెల 17వ తేదీన విజయనగరంలో ఆర్ అండ్ బీ అతిథి గృహం సమీపంలో ఉన్న ఐఎంఏ హాలులో ఉదయం 10 గంటలకు ఏపీయూ డబ్ల్యూజే ఆవిర్భావ దినోత్సవ వేడుకలు జరుగుతాయని ఆంధ్ర ప్రదేశ్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ జిల్లా అధ్యక్షుడు అల్లు సూరిబాబు స్పష్టం చేశారు.ఈ మేరకు నగరంలోని ఆర్టీసీ కాంప్లెక్స్ వద్ద జీఎస్ఆర్ హోటల్ ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో యూనియన్ నాయకులు పంచాది అప్పారావు,రాధాకృష్ణ,పాత్రోలు కూడా మాట్లాడారు. సిక్కోలుకు చెందిన చలపతిరావు యూనియన్ స్థాపించి తొలి మహాసభలు హైదరాబాద్ జూబ్లీ హాలులో జరిగాయని మహా పాత్రో తెలిపారు. నగరంలోని ఇండియన్ మెడికల్ హాల్లో జరగనున్న 67 సభలకు రెండు జిల్లాల నుంచి విలేకరులంతా హాజరు కావాలని రాధాకృష్ణ కోరారు.ఆ రోజు జరిగే ఆవిర్భావ దినోత్సవ వేడుకలకు కేంద్ర మంత్రి కే రామ్మోహన్ నాయుడు ముఖ్య అతిథిగా హాజరవుతారని జిల్లా అధ్యక్షుడు సూరిబాబు తెలిపారు. ఈ సమావేశంలో యూనియన్ జిల్లా కార్యదర్శి ఎంఎస్ఎన్ రాజు తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి బ్యాడ్మింటన్ పోటీలకు ధర్మవరం విద్యార్థిని ఎంపిక

విశాలాంధ్ర - శృంగవరపుకోట : ధర్మవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన అల్లాడ కాత్యాయని ఈనెల 20వ తేదీన విజయనగరం డి.ఎస్.ఎ ఇండోర్ స్టేడియంలో జిల్లా బ్యాడ్మింటన్ అసోసియేషన్ వారు నిర్వ హించిన జిల్లా స్థాయి బ్యాడ్మింటన్ ఉమెన్ డబుల్స్ పోటీలలో పి. మౌనికతో కలిసి ద్వితీయ స్థానం సాధించింది అని పాఠశాల ఫిజికల్ డైరెక్టర్లు డాక్టర్ పొట్నూరు శ్రీరాములు,లోకి రెడ్డి కృష్ణలు తెలియజేశారు.గెలుపొందిన కాత్యాయినికి పాఠశాల ప్రధానో పాధ్యాయులు బంగారు ఉమామహేశ్వరరావు, పాఠశాల విద్యా కమిటీ సభ్యులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఫిజికల్ డైరెక్టర్ శ్రీరాములు మాట్లాడుతూ కాత్యాయని ఆగస్టు 16 వ తేదీ నుండి 19 వ తేదీ విజయనగరం డిఎస్ఏ ఇండోర్ స్టేడియంలో జరగబోవు రాష్ట్రస్థాయి బ్యాడ్మింటన్ పోటీల్లో విజయనగరం జిల్లా జట్టుకు ప్రాతినిధ్యం వహిస్తుందని అన్నారు.

రోడ్డుతో పాటు కాలువలు నిర్మాణం చేయాలి

విశాలాంధ్ర - బొబ్బిలి : పట్టణం 8,వ వార్డు జయప్రకాష్ మున్సిపల్ స్కూల్ వద్ద గత వారం రోజుల క్రితం రోడ్డు ప్రమాదంలో బాలుడు మృతి చెందిన సంఘటన పాఠకులకు విధితమే. రోడ్డు ప్రమాదాల నివారణకు ఎమ్మెల్యే ఆర్వీఎస్కేకే రంగారావు (బేబినాయన) మున్సిపల్ అధికారులు స్పందించి తాత్కాలిక రోడ్డు మరమ్మతులు ఈరోజుకు పూర్తి చేశారు. అయితే ఈరోజు సాయంత్రం చాలా పెద్ద వర్షం కురవడంతో ఇరువైపులా కాలువలు లేకపోవడంతో మళ్లీ యధావిధిగా ఒకవైపు ఉన్న కాలువ నుండి మురుగు నీరు అంతా కూడా రోడ్లపైకి వచ్చి ఇండ్ల ముందుకు వస్తుందని. దాని వలన రోడ్లు పాడవుతున్నాయని. ప్రజాధనం వృధా అవుతుందని. కాలువ నుండి వచ్చే గాజు సీసాలు చెత్తాచెదారం రోడ్డుపై ఉంటుందని. రోడ్డుపై వచ్చే స్కూల్ పిల్లలకు,పాదచారులకు, వాహనదారులకు, వాటి వల్ల ఏ ప్రమాదమైన జరగవచ్చు కాబట్టి కాలువలు లేకుండా రోడ్లు వేసి ఎంత డబ్బు ఖర్చు పెట్టినా వృధా అవుతుందని, కాలువలు వేసి రోడ్డు వేసి శాశ్వత పరిష్కారం చేయాలని నాయకులను, అధికారులను, స్థానికులు కోరారు .

స్వాతంత్ర్య సమరయోధుల ఋణం తీర్చుకుందాం
మోటివేషనల్ స్పీకర్ బూరాడ శివకృష్ణ

విశాలాంధ్ర - రాజాం : దేశ స్వాతంత్రం కోసం నిస్వార్థంగా ఎన్నో త్యాగాలు చేసి మనకి స్వేచ్ఛను స్వాతంత్ర్యాన్ని సమాన హక్కులను కల్పించిన మహాత్ములను సంవత్సరంలో కేవలం ఒక రోజు మాత్రమే గుర్తుకు తెచ్చుకుని మిగిలిన రోజులు మర్చిపోకూడదు. మేలు చేసిన వారిని మర్చిపోవడం మహా పాపం కావున వారి త్యాగాలను ప్రతీ క్షణం గుర్తు చేసుకుంటూ, వారి బాటలో మనం కూడా ప్రతీ క్షణం సమాజ హితం కోసం జీవిస్తూ, పిల్లలకు బాల్యం నుండే దేశ భక్తిని నింపి, వారు ఏ రంగంలోనికి వెళ్లినా దేశానికి సేవ చేసేలా తయారుచేయగలిగినప్పుడు, మనకోసం ప్రాణత్యాగాలు చేసిన స్వాతంత్ర్య సమరయోధుల ఋణం తీర్చుకున్నవాళ్ళమవుతామని మోటివేషనల్ స్పీకర్ బూరాడ శివకృష్ణ తెలియచేశారు.

గరివిడిలో ఘోర రోడ్డు ప్రమాదం
లారీ-బైక్ ఢీకొని ఒకరి మృతి.. మరో యువకుడి పరిస్థితి విషమం

విశాలాంధ్ర - గరివిడి : గరివిడిలో ఫేకర్ పరిశ్రమ సమీపంలో మంగళవారం జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో డి.ఎఫ్.ఎన్ కాలనీకి చెందిన కోంద్రు కరుణ(26) అనే యువకుడు దుర్మరణం చెందాడు. మరో యువకుడు కింతాడ రేవంత్ పరిస్థితి విషమంగా ఉండటంతో మెరుగైన వైద్యం కోసం విజయనగరం తరలించారు. పోలీసులు, స్థానికులు అందించిన వివరాలు ఈ విధంగా వన్నాయి. డి.ఎఫ్.ఎన్ కాలనీకి చెందిన కరుణ, రేవంత్, నూకరాజు ముగ్గురూ బైక్ మీద వెలుతూ ఎదురుగా వస్తున్న లారీని ఢీకొనడంతో కోంద్రు కరుణ మృత్యువాత పడ్డాడు.ఇదే బైక్ పై ఉన్న రేవంత్ తీవ్ర గాయాలతో ప్రాణాపాయ స్థితిలో చికిత్స పొందుతున్నాడు.మరో యువకుడు నూకరాజు స్వల్ప గాయాలతో బయటపడ్డాడు.ఈ ప్రమాదంతో డీ.ఎఫ్.ఎన్ కాలనీలో విషాద ఛాయలు అలుముకున్నాయి. గరివిడి ఎస్.ఐ. దామోదర రావు కేసును దర్యాప్తు చేస్తున్నారు.

కొంపముంచిన అనుమానం
గృహిణి బలి

విశాలాంధ్ర - శృంగవరపుకోట : ఎస్ కోట మండలం మూలబద్దవాళ్ళ పంచాయతీ అమ్మపాలెం గ్రామానికి చెందిన దేవరపు దేవుడు(37) అనే వ్యక్తి తన భార్య అయినా దేవవరపు రవణమ్మ(35) ను అనుమానంతో గొడవపడి ఈనెల 11వ తేదీ రాత్రి 8 గంటల సమయంలో తన ఇంటిలో రవణమ్మ తలపై చెక్క కర్రతో గట్టిగా కొట్టగా ఆమె తలకి గట్టిగా గాయం కావడంతో అధిక రక్తం పోవడంతో స్పృహ కోల్పోయింది ఈ విషయం తెలుసుకున్న చుట్టు పక్కల వారు సహాయంతో రమణమ్మను విశాఖ పట్నం కెజిహెచ్ లో జాయిన్ చేయడం జరిగింది. ఆమె చికిత్స పొందుతూ 12వ తారీకు రాత్రి మృతి చెందింది రవణమ్మకు ఒక బాబు ఒక పాప ఉన్నారు మృతురాలి తమ్ముడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు సర్కిల్ ఇన్స్పెక్టర్ వేచలపు నారాయణ మూర్తి కేసు నమోదు చేసి దర్యాప్తు చేశారు ముద్దాయి అయినటువంటి దేవవరపు దేవుడును రిమాండ్ నిమిత్తము ఎస్ కోట న్యాయస్థానానికి తరలించినట్లు సీఐ సమాచారం అందించారు.

ఎంపీడీఓకు ఘన వీడ్కోలు

విశాలాంధ్ర - వంగర : వంగర ఎంపిడిఓ సాల్మన్ రాజు బదిలీ పై వెల్లనున్న ఆయన్ని మంగళ వారం నాడు ఘనంగా వీడ్కోలు సన్మాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఎంపిడిఓ ను స్థానిక ఎంపీపీ సురేష్ ముఖర్జీ ఆయన్ని ఘనంగా సన్మానించారు. సాల్మన్ రాజు ఎన్నికల ముందు మన్యం జిల్లాగుమ్మలక్ష్మీపురం మండలం నుండి ఎంపిడిఓ గా ఇక్కడ నియమితు లయ్యారు.మరలా ప్రస్తుతం గుమ్మలక్షింపురం ఎంపిడిఓ గానే నియమి తులయ్యారు. అక్కడ బాధ్యతలు చేపట్ట నున్నారు. ఆయన్ని ఈ రోజు ఎంపీపీ సురేష్ ముఖర్జీ ఎంపిడిఓ కార్యాలయ సిబ్బంది వేర్వేరుగా దుశ్శా లువలతో ఘనంగాగా సన్మానించి గిప్టుల ను ఆయనకు బహూకరించారు.అంతే కాకుండా ఎంపిడిఓను మండలంలో గల 19 గ్రామ సచివాలయాల పంచాయతీ సెక్రటరీలు,మండల సచివాలయాల మహిళా పోలీసులు తదితరులు ఘనంగా సన్మానించారు.

ఏనుగుల గుంపును తరలించాలి : ఎంపీపీ సురేష్ ముఖర్జీ

విశాలాంధ్ర - వంగర : మండలంలో వీవీఅర్పేట,రాజుల గుమ్మడ తదితర గ్రామాల్లో గత నాలుగు రోజులుగా అక్కడ ఉన్నటువంటి ఏనుగుల గుంపు రైతుల పంటలను పాడు చేస్తున్న ఏనుగుల గుంపు ను అటవీ,రెవెన్యూ అధికారులు కల్పించుకొని వెంటనే వాటిని అచ్చట నుండి తరలించటానికి చర్యలు తీసుకోవాలని ఎంపీపీ ఉత్తరావెల్లి సురేష్ ముఖర్జీ కోరారు. మంగళ వారం నాడు ఆయన ఎంపీపీ కార్యాలయంలో స్థానిక విలేఖర్లతో ఆయన మాట్లా డుతూ,గజరాజులగుంపు ఆయా గ్రామాల్లో గత నాలుగు రోజులుగా చెఱకు, వరి,పామాయిల్,అరటి తోటను పాడు చేయటంతో రైతులు పూర్తిగానష్ట పోతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.ఆరుగాలం శ్రమించి పండించిన పంటలను ధ్వంసం చేయటం వల్ల రైతులు చేసింది లేక నష్టపోతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు.రైతులను తీవ్ర నష్టాలు పాల్జేస్తున్న ఏనుగులు గుంపును తరలించాలని అధికారులను ఆయన కోరారు.రోజు, రోజుకు గజరాజులు గుంపు ఈ గ్రామాల్లో పంటపొలాలకు నష్టాలను నివారించాలంటే వాటిని ఇక్కడ నుంచి తరలించకపోతే మండలంలో ఈ గ్రామాలలోనే కాకుండా,అన్ని గ్రామాల్లోకి ప్రవేశించి మరింత పంటలును పాడుచేసే ప్రమాదంఉంటుందిని,ఇంకానూ పంటలను, ప్రజలకు ఇబ్బందులుకలగకుండా సంబంధిత అధికారులు కల్పించుకొని వెంటనే వాటిని తొలగించే ప్రయత్నం చేయాలని కోరారు.గ్రామాల్లో తిష్ట వేయటం వల్ల గ్రామాల ప్రజలు భయాందోళనకు గురికావడం జరుగుతుందన్నారు.రైతులునష్ట పోయిన మొక్క జొన్న,అరటి,వరి,చెఱకు తదితరపంయలు కొంతమేర నష్టం వాటిల్లిందని,నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

బెల్ట్ షాపులు ఎక్కువైపోతున్నాయి..

విశాలాంధ్ర - గజపతినగరం : గజపతినగరం, పురిటిపెంట ఈ రెండు జంట గ్రామాలైన ఆయా గ్రామాల్లో విచ్చలవిడిగా మద్యం ఏరులై పారుతుంది. జంట నగరాలైన ఈ రెండు గ్రామాల్లో గత ప్రభుత్వం నుంచి ఇప్పటివరకు బెల్ట్ షాపుల ద్వారా తెల్లవారుజాము నుంచే మద్యం విక్రయాలు సాగుతూనే ఉన్నాయి. ప్రభుత్వ మద్యం దుకాణాలు ఉదయం 11 గంటల వరకు తెరవరు ఈ లోపల క్వాటర్ బాటిల్ పై 50 రూపాయలు చొప్పున విక్రయిస్తున్నారు ఈ పద్ధతికి మందుబాబులు కూడా అలవాటయ్యారు ఇది ఇలా ఉండగా బెల్ట్ షాపులు విషయంలో ఎక్సైజ్ శాఖ అధికారులు ఎందుకో తెలియదు గానీ, అక్రమ మద్యం షాపులు అరికట్టడంలో పూర్తిగా విఫలం అయ్యారని చెప్పొచ్చు అయితే ఇటీవల విజయనగరం జిల్లా పోలీస్ ఎస్పీగా బాధ్యతలు చేపట్టిన వకుల్ జిందాల్ ఈ బెల్ట్ షాపులు విషయంలో చాలా సీరియస్ గా ఉంటున్న ఆ శాఖ సిబ్బంది కి ఆదేశాలు జారీ చేసిన ఎటువంటి ఫలితం కనబడడం లేదు. ప్రభుత్వ షాపుల్లో ఎక్కడా దొరకని మద్యం బ్రాండ్స్ గజపతినగరం పురిటి పెంటలో బ్రహ్మాండంగా దొరుకుతున్నాయి ఈ పరిస్థితిల్లో ఈ అక్రమ మద్యం నిరోధించడానికి ఎవ్వరు అనుకుంటారో వాళ్ళ నిర్ణయానికి వదిలేద్దాం

బొబ్బిలిలో కుక్కలు హల్చల్....!
బాలుడికి దారుణంగా కరిచిన వైనం...!
రోడ్లపై విచ్చలవిడిగా తిరుగుతున్న కుక్కలు..!
చర్యలు చేపట్టాలని పట్టణ ప్రజలు డిమాండ్

విశాలాంధ్ర - బొబ్బిలి : పట్టణం జండా వీధి లో మంగళవారం బాలుడికి కుక్కలు దారుణంగా కరవడంతో గాయాలు పాలయ్యారు. దీంతో ఆ బాలుడిని తల్లిదండ్రులు వైద్యం కోసం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.కుక్కలు నిర్మూలన చేయాలని పురపాల అధికారులు పట్టించుకోకపోవడం దారుణంగా ఉందని వాపోయారు. పట్టణంలో విచ్చలవిడిగా కుక్కలు రోడ్లపై సంచరిస్తున్నాయి. వాటిని నిర్మూలించ వలసిన బాధ్యత పురపాలక అధికారులకు లేదా.....? అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా పురపాలక అధికారులు స్పందించాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు.

కేజీబీవి పాఠశాలలో న్యాయ అవగాహన సదస్సు

విశాలాంధ్ర - రాజాం : న్యాయ సేవా సంస్థ, రాజాం ఆధ్వర్యంలో తేదీ 13-08- 2024 న రాజాం మండలములోని గురవాం గ్రామములోగల కస్తూర్బాగాంధీ. బాలికవిద్యాలయంను రాజాం మండల న్యాయ సేవా సంఘం అధ్యకులు సీనియర్ సివిల్ జడ్జ్ సి.హెచ్.వివేక్ ఆనంద్ శ్రీనివాస్ సందర్శించి మౌలిక సదుపాయములు గూర్చి స్వయముగా పరిశీలించి తెలుసుకోవడం జరిగింది. పాఠశాల తరగతి గదులను, వంటగదిని, స్టోరూంను, రోజువారీ అందిస్తున్న ఆహార మెనుని పరిశీలించారు. అంతేకాకుండా, విద్యార్థినుల జీవన పరిస్థితులను, పరిసరాల స్థితిగతులను పరిశీలించడం జరిగింది. విద్యార్థినులకు అందుతున్న సదుపాయాలు అనగా భోజన సదుపాయములు, తాగునీటి సదుపాయములు, పరిశుద్ధత తదితర అంశములను స్వయముగా వారినే అడిగి తెలుసుకున్నారు. అంతేకాకుండా వారికి అందజేస్తున్న సదుపాయములగూర్చి, విద్యాబోధన ప్రక్రియగురించి పాఠశాల ప్రిన్సిపల్ పి. సావిత్రిని అడిగి తెలుసుకున్నారు. ఆనంతరము పాఠశాల ఆవరణములో న్యాయ అవగాహన సదస్సును నిర్వహించడం జరిగింది. ఈ సదస్సులో అద్యకులవారు మాట్లాడుతూ భారత రాజ్యాంగము, పిల్లల దైనందిన జీవితములో అవసరమైన ప్రాథమికి, చట్టపరమైన అంశములు, సమాజములో బాలికలు ఎదుర్కుంటున్న దుర్బలత్వాలు, వాటిని ఏవిధముగా అధిగమించాలి అనే విషయములపై సమగ్రముగా వివరించారు. మన రాజ్యాంగము అందరికీ సమాన హక్కులు, భాధ్యతలను కల్పించిందని, మనం భాధ్యతాయుతముగా చట్టాలను అనుసరించి నడుచుకొని హక్కులను సాధించుకోవాలని అన్నారు. ప్రభుత్వాలు ఉచిత నిర్బంద విద్యను అందిస్తున్నాయని, అందరూ చదువుకొని, మంచి పౌరులుగా గుర్తింపు తెచ్చుకోవాలని అన్నారు. పిల్లలకు ఎటువంటి న్యాయపరమైన ఇబ్బందులుకలిగిన వారి తల్లిదండ్రులద్వారాగాని, ఉపాధ్యాయుల ద్వారగాని, అందుబాటులో ఉండే న్యాయసేవా సంస్థలను ఆశ్రయించి న్యాయంపొందవచ్చుయని తెలియజేశారు. నేటి సమాజములో పిల్లలపై అఘాయిత్యలు ఎక్కువయ్యాయని మరి ముఖ్యముగా బాలికలు అప్రమత్తతో మెలగాలని, ఏదైనా ఇబ్బందికర పరిస్థితులు ఎదురైనట్లయిన వెంటనే తల్లిదండ్రులకుగాని, ఉపాధ్యాయులకుగాని తెలియజేయాలని సూచించారు. ఇంటికి దూరముగా ఉంటూ కేజీబీవీఎస్ లో చదువుకుంటున్న విద్యార్థినులను ఉపాధ్యాయులు చక్కగా చూసుకోవాలని, వారికి కావలసిన మౌలిక సదుపాయాలతోపాటు క్రమశిక్షణతో కూడిన విద్యను అందివ్వాలని అన్నారు. ఈ సందర్భన అవగాహన సదస్సులో రాజాం బార్ అసోసియేషన్ నుండి వైస్ ప్రెసిడెంట్ ఆర్. ఈ సి.హెచ్. జయదేవి, జుయింట్ సెక్రటరీ ఎం. శ్రీనివాసరావు, సీనియర్ న్యాయవాది నారాయణరావు, రాజాం టౌన్ పోలీసు సిబ్బంది. కేజీబీవీ ప్రిన్సిపల్ పి.సావిత్రి, బోధన మరియు బోధనేతర సిబ్బంది. అధిక సంఖ్యలో విద్యార్థినులు, తదితరులు పాల్గొన్నారు.